ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 28-10.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 8వ కేంద్ర వేతన సంఘం నియమావళికి - కేంద్ర మంత్రివర్గం ఈ రోజు ఆమోదం తెలిపింది.
2. పత్తిలో ప్రస్తుత తేమ శాతం నిబంధనలు సడలించాలని, పత్తికి కనీస మద్దతు ధరను పెంచాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి భారత పత్తి సంస్థను కోరారు.
3. ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో - కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని - రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆరోపించారు.
4. మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

----------------------------

**CABINET**

8వ కేంద్ర వేతన సంఘం నియమావళికి - కేంద్ర మంత్రివర్గం ఈ రోజు ఆమోదం తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన కేబినెట్ సమావేశం తర్వాత సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... వేతన కమిషన్ ఏర్పాటు చేసిన తేదీ నుండి 18 నెలల్లోపు సిఫార్సులు చేస్తుందని అన్నారు. ఈ కమిషన్‌లో ఒక చైర్‌పర్సన్ తో సహా ఒక పార్ట్ టైమ్ సభ్యుడు, ఒక సభ్య కార్యదర్శి ఉంటారని ఆయన తెలియజేశారు.

**BYTE – VAISHNAV**

2025-26 రబీ సీజన్ కోసం ఫాస్ఫేటిక్, పొటాషియం ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను కూడా క్యాబినెట్ ఆమోదించింది. 2025 రబీకి దాదాపు 37 వేల 952 కోట్ల రూపాయల సబ్సిడీని క్యాబినెట్ ఆమోదించిందని, ఈ రేట్లు అక్టోబర్ 1 నుండి వర్తిస్తాయని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

---------------------------

**NBS-KISHAN:**

2025-26 రబీ సీజన్‌కు 37 వేల 952 కోట్ల  రూపాయల విలువైన ఎరువుల రాయితీ పథకం అమలు చేయాలన్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం రైతులకు సరసమైన ధరల్లో ఎరువులను అందించడంతో పాటు.. ఎరువుల తయారీదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలనే కేంద్ర నిబద్ధతను తెలియజేస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి  అన్నారు. న్నారు. దీని ఫలితంగా అంతర్జాతీయంగా పెరుగుతున్న ఎరువుల ధరల ప్రభావం నుంచి రైతులకు ఉపశమనం అందించడంతో పాటు.. ఎరువుల సంస్థలకు తోడ్పాటు లభిస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు.

**PN**

----------------------------

**CCI**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాతో రాష్ట్ర రోడ్లు,  భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు ముంబైలో సమావేశమయ్యారు. అకాల వర్షాలు, పెరుగుతున్న సాగు ఖర్చుల కారణంగా తెలంగాణలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయనతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రస్తుత తేమ శాతం నిబంధనలను సడలించడం, కనీస మద్దతు ధర పెంపు, తెగుళ్ల దాడులు, అస్థిర వాతావరణం వల్ల ప్రభావితమైన రైతులకు తక్షణ సహాయం అందించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి

కోరారు. తెలంగాణలో అధిక తేమ స్థాయిలు ఉన్నందున, ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ (FAQ) నిబంధనల కింద ప్రస్తుత తేమ శాతాన్ని 8 నుంచి 12 శాతంగా నిర్వహించడం సాధ్యం కాదని కోమటిరెడ్డి చెప్పారు. CCI ఛైర్మన్ లలిత్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఈ సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రికి హామీ ఇచ్చినట్లు అధికారిక ప్రకటన తెలిపింది

**PN**

----------------------------

**BJP**

ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆరోపించారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో ఆయన దివ్యాంగుల ప్రతినిధులతో సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం - వికలాంగుల కోసం సంక్షేమ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి, తర్వాత మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా వారి నెలవారీ పెన్షన్‌ను 4 వేల రూపాయల నుండి 6 వేల రూపాయలకు పెంచడంలో విఫలమైందని, ఆధునిక సహాయ పరికరాల పంపిణీని లేదా ప్రత్యేక ఉపాధి కోటాను అమలు చేయడాన్ని కూడా విస్మరించిందని దివ్యాంగుల ప్రతినిధులు తెలిపారు. కేంద్రం - వికలాంగులకు ఉచితంగా ట్రైసైకిళ్లు, హియరింగ్ ఎయిడ్‌లు, ఇతర సహాయ పరికరాలను అందిస్తోందని రాంచందర్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో - మోదీ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఆయన చెప్పారు.

**PN**

-------------------------

**MAOIST**

నిషేధిత సీపీఐ మావోయిస్ట్ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నతో కలిసి ఈ రోజు రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ప్రకాశ్ 45 సంవత్సరాలకు పైగా మావోయిస్టు ఉద్యమంతో సంబంధం కలిగి ఉన్నారని, పార్టీలో అనేక కీలక పదవులను నిర్వహించారని పోలీసులు తెలిపారు.

**DESK**

-----------------------

**పోలీసు అమరవీరుల బైక్ ర్యాలీ**

ప్రజల ప్రాణాలను కాపాడడంలో అమరులైన పోలీసుల ఆశయాలకు అనుగుణంగా పని చేయడమే - వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.  పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సూర్యాపేటలో స్థానిక ప్రజలతో కలిసి పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ మంచి చేసే వారికి పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ గా ఉంటారని అన్నారు.

**పీటీసీ - నల్లగొండ**

----------------------------

**అమరవీరుల దినోత్సవం బైక్ ర్యాలీ**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సంధర్బంగా నల్లగొండలోని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ 12వ బెటాలియన్ ఆధ్వర్యంలో  బ్యాండు డిస్ప్లే,  బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ వీరయ్య  మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా గత సంవత్సరం నుండి 192 మంది  పోలీసులు వీర మరణం పొందారనీ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు..

**పీటీసీ - నల్లగొండ**

----------------------------

**రక్తదానం**

రక్తదానం - ప్రాణధానంతో సమానమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్లలో ఏర్పాటు మెగా రక్తదాన శిబిరంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేష్ బి. గితే స్వయంగా రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

---------------------------

## WEATHER

మొంథా తుఫాను బంగాళాఖాతం మీదుగా వాయువ్య దిశగా కదిలి ఈరోజు తీవ్రమైన తుఫానుగా కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇది ఈరోజు రాత్రి కల్లా మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుఫానుగా మారి గంటకు 90 నుండి 100 కిలో మీటర్ల వేగంతో ఆంధ్రప్రదేశ్ లో తీరాన్ని దాటుతుంది. దీని ప్రభావంతో తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొని ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే కొమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, జనగాం,

నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

**PN**

------------------------

**VAISHNAV**

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో మొంథా తుఫాను ప్రభావాన్ని అంచనా వేస్తూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే శాఖను ఆదేశించారు. తూర్పు, దక్షిణ-మధ్య రైల్వే జోన్‌ల అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, రైలు సేవలను త్వరగా పునరుద్ధరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని వైష్ణవ్ ఆదేశించారు

**ANI**

-----------------------

**వనపర్తి జిల్లా**

ప్రజల భాగస్వామ్యంతో మెరుగైన శాంతి భద్రతలను కల్పించేందుకే ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నామని వనపర్తి డి.ఎస్.పీ వెంకటేశ్వర్ రావు అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు షీ టీమ్స్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, భరోసా కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు.

**బైట్ - వెంకటేశ్వరరావు, డి.ఎస్.పి**

**పీటీసీ - వనపర్తి**

-------------------------------

**కుష్టు వ్యాధిపై అవగాహన**

కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర బృందం సభ్యులు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

హెచ్ఇఓ శ్యామ్ లాల్ అధ్యక్షతన సిబ్బందికి కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**ఆసిఫాబాద్ - పిటిసి**

-------------------------------

| ALL INDIA RADIO : HYDERABAD | | |
|---|---|---|
| REGIONAL NEWS BULLETIN 28th OCT, 2025 | | |
| SDP:HR | (Released at 16:27) | PAGE NO: 01 |

**BY-ELECTION:** District Election Officer and GHMC Commissioner R V Karnan has urged Presiding and Assistant Presiding Officers to discharge their election duties with utmost responsibility and ensure the by-election process in Jubilee Hills Assembly Constituency is conducted smoothly. Addressing the second phase of training held today at Narayanamma Engineering College at Sheikhpet in Hyderabad. Karnan emphasised that officers must have a clear understanding of their roles and responsibilities during polling. About 500 officers participated in the training, conducted in two sessions. Election Police Observer Om Prakash Tripathi and Expenditure Observer Sanjeev Kumar Lal observed the proceedings. GHMC Additional Commissioner (Elections) Hemant Keshav Patil, along with master trainers explained the polling process through a detailed PowerPoint presentation, an official statement said. PN 12

**BANDI-IMD:** Heavy to very Heavy rainfall over the next two days due to Cyclone Montha, union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar has said Centre is fully prepared to assist both Telugu states. Addressing the media at the inauguration of a private child rehabilitation centre in Karimnagar, Bandi Sanjay said Centre has deployed NDRF teams in 19 districts of Andhra Pradesh and are in constant touch with senior NDRF officials. The central government will extend all necessary support and cooperation," he assured.PTC/KMN 7

**CCI:** State Roads & Buildings Minister Komatireddy Venkat Reddy today met Cotton Corporation of India (CCI) chairman and managing director Lalit Kumar Gupta in Mumbai and discussed challenges faced by cotton farmers in Telangana due to unseasonal rains and rising cultivation costs. During the hour-long meeting, the Minister sought relaxation of current moisture content norms, increase in the Minimum Support Price (MSP) and immediate relief measures for farmers affected by pest attacks and erratic weather. Komatireddy emphasised that maintaining the existing moisture percentage of 8-12 per cent under Fair Average Quality (FAQ) norms is not feasible given high humidity levels in Telangana. Responding to the appeal, CCI Chairman Lalit Kumar Gupta assured the Minister that the issues would be discussed with the Central government and addressed positively, an official statement said. PN 12



**WEATHER:**The Cyclonic Storm "Montha" [Pronunciation: Mon-Tha] moved North[1]northwestwards over Bay of Bengal and intensified into a severe cyclonic storm and lay centered today. It will cross Andhra Pradesh coast between Machilipatnam and Kalingapatnam around Kakinada during evening/night of today as a severe cyclonic storm with a maximum sustained wind speed of 90-100 kmph. Very Heavy to Extremely Heavy Rainfall accompanied with Thunderstorm, Lightning and Gusty winds very likely to occur at isolated places in Mulugu, Bhadradri Kothagudem, Khammam districts of Telangana. A Red alert has been issued. Heavy to Very Heavy Rainfall accompanied with Thunderstorm, Lightning and Gusty winds very likely to occur at isolated places in Mancherial, Peddapalli, Jayashankar Bhupalpally, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanumakonda districts of Telangana. An Orange alert to above districts, Heavy Rainfall very likely to occur at isolated places in KomuramBheem Asifabad,

Jagtial, Karimnagar, Siddipet, Yadadri Bhuvanagiri, Jangaon, Nagarkurnool districts of State today. A yellow alert has been issued to these districts. PN 15

**VAISHNAW:** Union Minister Ashwini Vaishnaw today directed railways to take precautionary measures in anticipation of Cyclone Montha's impact on the East Coast, particularly in Andhra Pradesh, Odisha, and Telangana.Vaishnaw has directed all officials of East Coast Railway (ECoR) and South-Central Railway (SCR) zones to remain on high alert and to take proactive steps for the quick restoration of train services. ANI 6

**CABINET:**The Union Cabinet has approved the Terms of Reference of 8th Central Pay Commission. Briefing the media after the Cabinet meeting in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the Commission will make its recommendations within 18 months from the date of its constitution. He informed that the Commission will comprise one Chairperson, one Part-time Member, and one Member-Secretary.**(BYTE - Ashwini Vaishnaw)** The Cabinet also approved the Nutrient Based Subsidy rates for Rabi Season 2025-26 on Phosphatic and Potassic fertilisers. Vaishnaw said the Cabinet has approved a subsidy of about 37 thousand 952 crore rupees for Rabi 2025 and the rates will be applicable from 1st of October. NSD 10

**BJP:** State BJP President N Ramchander Rao today accused Congress government of betraying persons with disabilities by failing to fulfill its pre-election promises. He met with several Divyang representatives at Party office and enquired about their problems. He alleged that Chief Minister Revanth Reddy’s government had deceived disabled community after promising significant welfare measures. The Divyang representatives said government had failed to raise their monthly pension from 4,000 rupees to 6,000 rupees as promised and neglected the distribution of modern assistive devices or implementation of a special employment quota. The

BJP leader said Centre had been providing free tricycles, hearing aids, and other assistive equipment to the differently-abled. He added that the Modi government had ensured 4 per cent reservation in Central government jobs. PN 11

**MAOIST:** Senior CPI (Maoist) leader and State Committee member, Bandi Prakash alias Prabhat along with party's Central committee member Pulluri Prasad Rao alia Chandranna has surrendered before Telangana Director General of Police Shivadhar Reddy today. According to the police, Prakash has been associated with the Maoist movement for over 45 years, holding several key positions in the party's hierarchy. Bandi Prakash served as the President of the Singareni Workers' Union, an organisation believed to have links with the Maoists. DESK 7

**TASL:** Tata Advanced Systems Limited (TASL), in collaboration with Safran Aircraft Engines, has established a new Aero Engine Rotative Components Manufacturing Facility at Adibatla with an investment of 425 crore rupees. The facility was inaugurated by State Minister for IT and Industries, Duddilla Sridhar Babu, during a ceremony held at HITEC City in Hyderabad today. The State-of-the-art unit is expected to generate employment for about 500 people. PN 6

**NBS-KISHAN:** Union Minister for Coal and Mines G Kishan Reddy said Union Cabinet's nod for implementation of the Nutrient-Based Subsidy (NBS) scheme worth 37,952 crore rupees for the 2025–26 Rabi season reflected the Centre's commitment to ensuring affordable fertilizers for farmers while easing financial pressure on manufacturers. In a statement Kishan Reddy said the move will support fertiliser manufacturing companies and protect farmers from the impact of rising international fertilizer prices. PN 7



**SAJJANAR:** In a proactive step to raise awareness about growing threat of AI-driven fraud, Hyderabad Police Commissioner VC Sajjanar has urged citizens to

adopt a “Safe Word” (code word) as a personal security measure against deepfake scams. Posting on his X account today, Sajjanar cautioned that AI tools were now capable of cloning faces and voices with startling accuracy, enabling fraudsters to impersonate friends, colleagues or even officials. He advised citizens to set a unique safe word with family members and trusted contacts and to verify any suspicious calls or messages using it before sharing personal or financial information. Meanwhile, cybercrime units across State have intensified digital literacy campaigns to help citizens identify and report such fraudulent activities.
PN 11

**HEADLINES**

1. Union Cabinet approves Terms of Reference of 8th Central Pay Commission.
2. State Minister Komatireddy Venkat Reddy urges Cotton Corportation of India to relax current moisture content norms and increase in Minimum Support Price for cotton.
3. State BJP President N Ramchander Rao accuses Congress government of betraying persons with disabilities by failing to fulfill its pre-election promises.
4. Due to impact of Cyclonic storm Montha Very Heavy to Extremely Heavy Rainfall very likely to occur at isolated places in Mulugu, Bhadradri Kothagudem, Khammam districts of Telangana. A Red alert has been issued.

**ORDER**

CABINET – NBS KISHAN – CCI – BJP - TASL –

**BREAK**

MAOIST - BY ELECTION – WEATHER – VAISHNAW – BANDI IMD – SAJJANAR – OTHER ITEMS IF ANY…